# 'యమలోకపు గూఢాచారి'

## ఏ. బీ. సీ. మాష్టారు తిప్పలు!

కథ

ఏ. బీ. సీ. మాస్టార్ని చూస్తే అటు యిల్లాలు, యిటు క్లాసులో పిల్లలు దులుపుతారు. అల్లరిచేస్తారు పురాణ మహిళ సావిత్రిని గురించి వివరించమంటే సినిమాతార సావిత్రిని గురించి బహుముఖ ప్రజ్ఞావంతురాలిలా, "నాటయామైపైన చిత్రాలకుపైగా కథానాయికగానటించి, యిటీవల 'చిన్నారిపాపలు' చిత్రానికి దర్శకత్వము కూడా వహించింది" అంటో స్టూడెంటు గరల్.

ఏ.బీ.సీ.కి మతిపోయింది. సావిత్రిని గురించి యిలా చెబితే, ఇక పురాణ పురుషుడు శ్రీరాముని గురించి ప్రశ్నిస్తే ఎన్. టి. రామారావు ప్రజ్ఞను పొగుడుతారేమోనని తనే స్వయంగా వివరించేందుకు పూనుకున్నాడు.

"చెప్తే మర్చిపోతామేమో బోర్డుమీద పాయింట్స్ వ్రాస్తే నోట్ బుక్‌లో ఎక్కించుకుంటాం" అందో చిలిపి స్టూడెంట్ గరల్.

ఏ.బీ.సీ.కి ఈసారి మరింత మతిపోయింది. ఎంత శ్రద్ధగా అమ్మాయిలు చదువుపై అసక్తి చూపుతున్నారని, బోర్డుమీదవ్రాసేందుకు వెనుక్కుతిరిగాడు. దానిమీదున్న బొమ్మనుచూచి నిజంగా మతిపోగొట్టుకున్నాడు. ఉదయం తన భార్యామణి కనకమహాలక్ష్మి టూకీగా కమలకు కాళ్లు వత్తాడు, అదృశ్యం బోర్డుమీదుంది, ఇంత శీఘ్రంగా ఈవార్త క్లాసుకు అందుతుందనుకోలేదు. అతని అదిరిపాటుకు క్లాసులోని వారంతా అల్లరిచేయడం మొదలుపెట్టారు.

"సైలెన్స్" ఈ అల్లరితోబాటు తెలివితేటలుకూడా వుంటే చాలా సంతోషించేవాణ్ణి నేను బోర్డుమీద వ్రాసినంత మాత్రాన ఏంలాభం? మీ బుర్రలోకెక్కాలి. శారదా... సావిత్రి గురించి నీవు చెప్పు.. అంటో టాపిక్ మార్చాడు.



"మానాన్న నిర్దోషి"లో విజయలలిత

శారద క్లాసుకంతా తెలివైంది, వినయ విధేయతలు కలది. సావిత్రి గురించి చెప్పుకుపోతుంది. ఆమె వివరించిన తర్వాత భర్తల యెడల భార్యలు ఎలా ప్రవర్తించాలో వుపన్యాసమిస్తున్నాడు ఏ. బీ. సీ.

పానకంలో పుడకలా ప్యూన్ ఒక లెటర్‌తో ప్రవేశించాడు. "సార్..." అన్నాడు.

"సిట్ డౌన్..." అన్నాడు ఏ. బీ. సీ. మూడ్‌లో వుండి.

ప్యూన్ గతుక్కుమన్నాడు... "నేను సార్" అన్నాడు.

"ఓ...నువ్వా... ఏం? యిక్కడకెందుకొచ్చావ్" ఉపన్యాసాన్ని ఆపి అడిగాడు.

"అమ్మగారు మీకీ చీటీ యిచ్చి" మాటలు పూర్తికాకుండానే చీటీని లాక్కునే, "ఇక నువ్వు వెళ్ళు..." అన్నారు ఏ. బీ. సీ.

"చాలా అర్జంటమటండీ..." నసిగాడు ప్యూన్.

"ఏంట్రా... రామాయణంలో పిడకలవేట... పది రూపాయలు సరిపోతాయా?"

లిస్టు పరిశీలనగా చూచేందుకు ప్రయత్నించాడు, కానీ కళ్ళజోడు లేకపోవడంతో టూకీగాఅడిగాడు.

"లిస్టు చూసి మీరే చెప్పండి."

మళ్ళీ మరోసారి చూశాడు ఏ. బీ. సీ.... "కళ్ళద్దాలు మరచిపోయాను: నీవే చదువు" అంటూ అందించాడు.

ప్యూన్ లిస్ట్‌ను ఏకరువుపెట్టాడు "మాక్స్ ఫ్యాక్టర్, పౌడర్ డబ్బా

[ తరువాయి 14వ పుట ]

# 'ఊర్వశి' శారదకు సన్మానం

మళయాళ 'తులాభారం' చిత్రంలో ఉత్తమ నటనకుగాను 'ఊర్వశి' అవార్డు పొందిన శ్రీమతి శారదకు సెవెన్ స్టార్స్ సిండికేట్ ఆధ్వర్యాన 12వ తేదీ ఉదయం రవీంద్రభారతిలో జరిగిన ఆరవ అంతర్ కళాశాలల సాంస్కృతికోత్సవ బహుమతి ప్రధాన సమావేశంలో సన్మానం జరిగింది. వివిధ కళాశాలల విద్యార్థి విద్యార్థినీ సంస్కృత, సాంస్కృతిక సంఘాలు సుమారు 60 వరకూ శ్రీమతి శారదకు పుష్పమాలలు సమర్పించారు అన్నపూర్ణ, నవయుగ, శ్రీ ఫిలింస్, రవీంద్ర ఆర్ట్స్, చక్రవర్తి చిత్ర సంస్థల తరఫున ఆమెకు పూలమాలలు అందజేసారు నటుడు శ్రీ నాగేశ్వరరావు, శ్రీ చలం, శ్రీ పద్మనాభం శ్రీమతి శారద నటనాభివృద్ధిని గురించి ప్రసంగించారు. శ్రీమతి శారద సమాధానమిస్తు తనకు చిత్రసీమలో స్థానం కల్పించి పితృతుల్యులుగా ప్రోత్సహించిన శ్రీ దుక్కిపాటి మధుసూదనరావుకు కృతజ్ఞతలు తెలియజేసారు.

శ్రీమతి శారద ఆ సమావేశంలో అంతర్ కళాశాల సాంస్కృతికోత్సవ ప్రదర్శనల్లో విజేతలకు బహుమతులందజేశారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయానికి శ్రీ నాగేశ్వరరావు రు. 25 వేలు విరాళం

---

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో ఫిబ్రవరి 14వ తేదీన సాయంత్రం జరిగిన ఒక సాంస్కృతిక కార్యక్రమం సందర్భంగా సినీనటులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు తమ చలనచిత్ర జీవిత రజతోత్సవ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రు 25 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు వైస్ ఛాన్సలర్ డాక్టర్ రావాడ సత్యనారాయణ ఆ విరాళం అందుకున్నారు. శ్రీ నాగేశ్వరరావు విద్యారంగ ప్రోత్సాహానికై మద్రాసు విశ్వవిద్యాలయానికి, ఆంధ్ర విశ్వవిద్యాలయానికి మునుపు విరాళాలిచ్చివున్నారు గుడివాడలో ఆయన పేరిట కళాశాల నిర్వహించబడుతున్నది అక్కినేని రజతోత్సవ సంఘం 25 మంది నిర్మాతలతో ఏర్పాటైనది శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి రు. 25 వేల విరాళం అందజేసింది భారీయెత్తున జరుపటానికి ఈ సంఘం వసూలుచేసిన లక్షరూపాయలనుంచి మరో 50 వేల రూపాయలు తుఫాను బాధితులకు సహాయంగా విరాళం ఇవ్వబడింది ప్రస్తుతం అసంతృప్తి సామాజిక పరిస్థితులపట్ల సానుభూతిగా శ్రీ అక్కినేని రజతోత్సవం విరమించబడి వసూలైన లక్షరూపాయలలో మిగిలిన రు 25 వేలను మైసూరు విశ్వవిద్యాలయానికి విరాళంగా ఇవ్వడానికి రజతోత్సవ సంఘం నిర్ణయించింది,

★

---

[ 11వ పుట నుండి ]

లు రెండు, ఉడుకులోన్ పెద్దబుడ్డీ, సెంట్ బాటిల్సు మూడు, గోళ్ళరంగు, కాయగూరలు, అరబస్తా బొగ్గులు, కట్టెలు..."

పోయింది...ప. బీ. సీ. ప్రాణం పోయినంత పనైంది. పిల్లలంతా ఒక్కటే గోల. అలాగే కూలబడిపోయాడు,

పసందైన హాస్యాన్ని అందిస్తున్న ప. బీ. సీ. గా రేలంగి, నటిస్తున్న యీ సన్నివేశం శ్రీ ఉదయ భాస్కర్స్ వారి "యమలోకపు గూఢచారి" వినోదాత్మక చిత్రం లోనిది శారదగా కృష్ణకుమారి, కమలగా ఛాయాదేవినటిస్తున్నారు.

నటవర్గం:-జగ్గయ్య, చలం, రేలంగి, హరనాథ్, నాగభూషణం, అల్లు రామలింగయ్య, డా. శివరామకృష్ణయ్య, సీతారాం, నాగరాజు, జయంత్, పి. సుబ్బయ్య నాగిరెడ్డి. జగ్గారావు, శ్రీరాములు రెడ్డి, కృష్ణకుమారి, సూర్యకాంతం, శారద, విజయలలిత, జ్యోతిలక్ష్మి, ఛాయాదేవి, సురేఖ మొదలగువారు,

సాంకేతికవర్గం:- కథ, మాటలు— రాజశ్రీ, పాటలు - సి. నారాయణరెడ్డి, దాశరథి, ఆరుద్ర, రాజశ్రీ, రత్నగిరి, సంగీతం - శివారెడ్డి, ఛాయ - కె. జానకిరాం, కళ — బి. యస్. కృష్ణకూర్పు - మార్తాండ్, నృత్యాలు - జయరాం, బి, చిన్నిసంపత్, సహకార దర్శకుడు - జి, మోహన్ రావు, సహాయ దర్శకుడు- ఎస్. కె. చక్రవర్తి, స్క్రీన్ ప్లే, దర్శకత్వం - పి. శ్రీనివాసన్, సమర్పణ - జి. వెంకటరెడ్డి, నిర్మాతలు - పి. నారాయణరెడ్డి, నాగమల్లేశు రెడ్డి, నిర్వహణ - ఎస్. వెంకటసుబ్బారెడ్డి.

విడుదల:- నార్త్ ఆంధ్ర- అప్సరా పిక్చర్స్, రాజమండ్రీ

సౌత్ ఆంధ్ర - శ్రీ నటరాజా పిక్చర్, విజయవాడ

సీడెడ్ — జయలక్ష్మి పిక్చర్స

నైజాం - ఉదయశ్రీ పిక్చర్స్.